ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



స్నేహపురి కాలనీ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 18: స్నేహపురి కాలనీలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మాధవరం స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు కలిశారు. సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. కాలనీలో ఓపెన్ నాలా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని, పలు ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. కాలనీ అభివృద్ధి చేసేందుకు కమిటీ సభ్యులకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, చలమారెడ్డి, శ్రీనివాస్, దశరథ్, మస్తాక్, వసీం, దిలీప్ పాల్గొన్నారు.

పకడ్బందీగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించాలి

శ్రీరామ నవమి వేడుకలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహణపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం, అన్నదాన వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈవో ఆంజనేయులు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు, ఆండాళ్, కుంకుమార్చన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

దుండిగల్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులుచ యువజన సంఘాల ప్రతినిధులు కృష్ణను కలిశారు. బస్తీలు, కాలనీల్లో సమస్యలు తెలియజేయడంతో పాటు పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద సహకారాలతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

సమస్యలు తెలుసుకుంటున్న శంభీపూర్ కృష్ణ

వైద్య సేవలు మెరుగుపరచాలి



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధాకర్ లాల్

మియాపూర్, మార్చి 18 : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మియాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్ల పరిధిలో బస్తీ దవాఖానలను జిల్లా వైద్యశాఖ అధికారి డా. సుధాకర్ లాల్ మంగళవారం తనిఖీ చేశారు. ఔటోపేషెంట్ రికార్డులు, మందుల పంపిణీ నివేదికలను పరిశీలించారు. సుధాకర్‌లాల్ మాట్లాడుతూ.. బస్తీ దవాఖానల్లో మెరుగైన సేవలను అందించాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. తనిఖీల్లో బస్తీ దవాఖానల వైద్యులు డాక్టర్ కీర్తి, డాక్టర్ శ్యామల, డాక్టర్ శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 18 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో మంగళవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి.టమాట 11, వంకాయ 18, బెండకాయ 45, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 28, కాకరకాయ 45, బీరకాయ 35, క్యాబేజి10, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 17, కాలీఫ్లవర్ 18, దొండ 40, చిక్కుడు 45, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 13, క్యాప్సికం 40, ఆలుగడ్డ 24, కీరా 16, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ (1) 16, కందగడ్డ 70, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 45, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, ముసగకాయ(1) 5 నుంచి 6, పచ్చి బఠాని 45, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 160, అల్లం 60, వెల్లుల్లి 140, చింతపండు 140, కరివేపాకు 100గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.



శుభాకాంక్షలు

బాలానగర్ : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాలరాజ్ పుట్టినరోజు వేడుకలు ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలరాజును శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రిటైల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మక్కల సత్యనారాయణ, నాయకులు నగేశ్ ముదిరాజ్, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

హెచ్‌సీయూను సందర్శించిన జర్మనీ ప్రతినిధుల బృందం



కొండాపూర్ : అంతర్జాతీయ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, ఇండో జర్మన్ అకాడమిక్ భాగస్వామ్యాలను పెంపొందించేందుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కృషి చేస్తుందని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ. బీజే రావు అన్నారు. మంగళవారం జర్మనీకి చెందిన విశ్వవిద్యాలయాల ప్రతినిధుల బృందం 21 మంది హెచ్‌సీయూను సందర్శించింది. బృందాన్ని వైస్ చాన్సలర్ సాదరంగా ఆహ్వానిస్తూ, వర్సిటీ విశిష్టతను వివరించారు. ఇండో జర్మన్ అకాడమీ భాగస్వామ్యంతో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, మెరుగైన పరిశోధనలు, అధ్యాపక, విద్యార్థుల ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో అందుబాటులోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో డీఏపీడి ఇండియా డైరెక్టర్ డాక్టర్ కట్జు లాచ్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ కై సిక్స్, వర్సిటీ ఆఫీసర్ ఫర్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్ డైరెక్టర్ ప్రొ. బ్రహ్మానందం మనవతి పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు జేఎన్టీయూహెచ్ విద్యార్థులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీ విద్యార్థుల ఫెలోషిప్, పెండింగ్ ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్, టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఎస్టీ హాస్టల్ పూర్తి చేయాలని పోటీ పరీక్షల కోసం కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు లకావత్ భాను ప్రకాశ్, ఆకాశ్ నాయక్, సన్నీ, ఇమ్మానియేల్, సురేశ్, సాయికిరణ్, భాను, ప్రేమ్, సాయికుమార్ పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 18: ఎస్సీ ఎస్టీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం జేఎన్టీయూహెచ్ వర్సిటీలో సేవా సంబంధిత విషయాలు అండ్ రిజర్వేషన్ నియమావళి (ఆర్ఓఆర్) పై నిర్వహించిన సమీక్షాసమావేశానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు, వర్సిటీ అధికారులు, ఎస్సీ, ఎస్టీ టీచింగ్, నాన్ టీచింగ్ సభ్యులు పాల్గొన్నారు. వర్సిటీ వైస్ చాన్సలర్‌మాట్లాడుతూ... వర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశాలలో, ఫ్యాకల్టీ నియామకాలలో రిజర్వేషన్ విధానాలను అనుసరిస్తున్నామని, వర్సిటీలో అంబేద్కర్ జయంతి, సావిత్రిబాయి పూలే లాంటి మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా ఎదగాలని, వారి నైపుణ్య అభివృద్ధికి జగిత్యాల, మంథని కళాశాలలను మోడల్ ఇన్‌స్టిట్యూట్ లుగా అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జేఎన్టీయూహెచ్ వర్సిటీలో జరిగిన సమావేశంలో వైస్ చాన్సలర్ కిషన్‌కుమార్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

రాజకీయ నాయకులతో సమావేశం

మాట్లాడుతున్న నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, డీసీ ముకుంద రెడ్డి

మియాపూర్, మార్చి 18 : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గస్థాయిలో ఆయా రాజకీయ నాయకులతో నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈఆర్వో, డీసీ ముకుందరెడ్డి మాట్లాడుతూ.. రాజకీయ పక్షాలు బూత్‌స్థాయిలో ఏజెంట్ల నియామక ప్రక్రియ నివేదికలు అందజేయాలని పేర్కొన్నారు. ఫాం 6,7,8 లపై మూడు నిమిషాల నిడివి ఉన్న వాయిస్ రికార్డర్‌ను నమోదు చేసి తమకు పంపాలని కోరారు. వీటిపై రాజకీయ పక్షాలకు అవగాహన ఉండాలని, తద్వారా ప్రజల్లోనూ అవగాహన కల్పించేందుకు తోడ్పడుతుందని ఈఆర్వో స్పష్టం చేశారు. బోగస్, అనర్హుల ఓట్ల తొలగింపునకు సహకరించాలని అభ్యర్థించారు. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చు వివరాలను అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా రాజకీయ పక్షాల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

పుట్‌పాత్.. ఆక్రమణల తొలగింపు

కొండాపూర్ : చందానగర్ సర్కిల్ - 20 పరిధిలోని శ్రీదేవి థియేటర్ అమీన్‌పూర్ రోడ్డు పుట్‌పాత్ ఆక్రమణలను మంగళవారం తొలగించారు. జడ్సీ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు చందానగర్ డీసీ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఆక్రమణలను తొలగించారు. నూతనంగా చేపట్టిన ఫ్లైఓవర్ నుంచి అమీన్‌పూర్ లింకు రోడ్డు పనుల్లోభాగంగా ఆక్రమణలు తొలగించినట్టు అధికారులు తెలిపారు.

దుండిగల్ :నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మంగళవారం బాచుపల్లిలో అనుమతులు లేని ఓ బహుళ అంతస్తుల నిర్మాణాన్ని కూల్చివేశారు. ప్రగతినగర్ కమాన్ (బావర్చి హోటల్) ఎదురుగా బస్‌స్టాప్ వద్ద అనుమతులు లేకుండా నిర్మించిన వాణిజ్య సముదాయాల (షెట్టర్లు)ను తొలగించారు. బహుళ అంతస్తుల భవనాన్ని గ్యా స్ కట్టర్లతో స్లాబును కట్ చేసిన సిబ్బంది షట్టర్లను నామమాత్రంగా తొలగించడంపై విమర్శలు తలెత్తుతున్నాయి. కొందరిపై కక్ష పూరితంగా వ్యవహరించడం సరికాదని పేర్కొంటున్నారు. ఓ వ్యక్తి 12 షెటర్లు నిర్మించగా చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్యుమరేటర్ల వేతనాలు చెల్లించాలి

వేతనాల కోసం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద వేచి ఉన్న మహిళలు

దుండిగల్, మార్చి18 : కుల గణన (సమగ్ర కుటుంబ సర్వే) నిర్వహించిన ఎన్యుమరేటర్లకు గౌరవ వేతనాలు ఇప్పించాలని పలువురు మహిళలు మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ ఆలీని కలిసి విజ్ఞప్తి చేశారు. పలువురు మహిళలు మాట్లాడుతూ..నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్లలో డివిజన్‌కు 10 మంది చొప్పున మొత్తం 330 మంది ఎన్యూమరేటర్లుగా పనిచేశామన్నారు. ఒక్కొక్కరు నెలరోజుల పాటు శ్రమించి 150 నుంచి 180 కుటుంబాల వరకు సర్వే నిర్వహించి కార్పొరేషన్ కార్యాలయంలో అప్పగించామని తెలిపారు. ఎన్యుమరేటర్లకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున గౌరవ వేతనం సర్వే పూర్తయిన పది రోజుల్లోనే చెల్లిస్తామని చెప్పిన అధికారులు ఇంకా చెల్లించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్న తమకు వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వేతనాల కోసం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ నాలుగైదు సార్లు ప్రదక్షిణాలు చేశామన్నారు. ఎన్నిసార్లు అడిగినా ఇదిగో... అదిగో అంటున్నారే తప్ప వేతనాలు ఇవ్వడం లేదన్నారు. విషయాన్ని కమిషనర్ సాబేర్ ఆలీ దృష్టికి తీసుకెళ్లిన మహిళలు తమ వేతనాలను ఇప్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆయన శనివారంలోగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

డాటా ఎంట్రీ ఆపరేటర్లకు డబ్బులు ఇంకా ఇవ్వలేదు

కులగణన పూర్తయిన తర్వాత సేకరించిన పూర్తి సమాచారాన్ని కంప్యూటర్‌లో ఎంటర్ చేశారు. అయితే వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేసిన ఆపరేటర్‌కు ఒక్కొక్క కుటుంబానికి గాను రూ.20 చొప్పున చెల్లిస్తామని ప్రభుత్వం గతంలోనే పేర్కొంది. కొందరు ఎన్యుమరేటర్లు సర్వే అనంతరం తమకు కొంత గిట్టుబాటు అవుతుందనే ఉద్దేశంతో డేటా ఆపరేటర్లుగాను పనిచేశారు.

డేటా ఆపరేటర్లకు డబ్బులు చెల్లిస్తామన్న అధికారులు నయా పైసా చెల్లించలేదని వారు వాపోయారు. ఇలా ఒక్కో డాటా ఆపరేటర్‌కు రూ.6 వేల వరకు రావాల్సి ఉందన్నారు. అధికారులు తమను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

దుండిగల్, మార్చి 18 : ఓ వ్యక్తి అదృష్టవశాత్తు ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఈ ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్‌లోని లక్ష్మీనగర్‌లో గుడ్డి లఖన్ కుసువా కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. కుటుంబ సభ్యులందరూ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. సోమవారం ఉదయం లఖన్ కుసువా రోజూ మాదిరిగానే పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకోగా ఇంటి వద్ద ఉండే కొడుకు రాహుల్ కుసువా (19) కనిపించలేదు. దీంతో ఆందోళనకు గురైన ఆయన రాహుల్ సెల్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. చుట్టుపక్కల, బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసిన ఆచూకీ లభించలేదు. దాంతో లఖన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ కొరతను తీర్చేందుకు

మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు

జీడిమెట్ల లోని విద్యుత్ డివిజనల్ కార్యాలయం ఆవరణలో నూతన మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న విద్యుత్ మేడ్చల్ డివిజన్ అధికారులు

కుత్బుల్లాపూర్ : విద్యుత్ కొరతను తీర్చేందుకు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను మంగళవారం మేడ్చల్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు ప్రారంభించారు. మేడ్చల్ ఎస్ఈ రవికుమార్ మాట్లాడుతూ.. అధిక లోడ్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయే పరిస్థితి ఎదురవుతుందన్నారు. ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా విద్యుత్ నిర్విరామంగా అందించేందుకు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉపయోగపడుతాయన్నారు. సమస్య ఎదురైనపుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు యంత్రాంగం, సిబ్బంది అందుబాటులో ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ డీఈ శ్రీనాథ్ రెడ్డి, జూన్ పోతరాజు, ప్రత్యేకాధికారి లీలా ప్రసాద్, కుత్బుల్లాపూర్ సబ్ డివిజన్ ఏడీఈ శ్రీకాంత్, కొంపల్లి ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

జగద్గిరిగుట్ట : పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని గాజుల రామారం ఉప కమిషనర్ మల్లారెడ్డి సూచించారు. జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో మంగళవారం ఉదయం డీసీ పర్యటించారు. వ్యర్థాలను తొలగిస్తామని, బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా కాలనీవాసులు సహకరించాలని సూచించారు. మహిళా భవన స్థలాన్ని పరిశీలించి, మౌలిక వసతులు సమస్యలపై స్థానికులతో మాట్లాడారు. పరిష్కారానికి చర్యలు తీసుకునేలా అధికారులకు సూచిస్తామన్నారు. కార్యక్రమంలో కౌసల్య, భరత్, కృష్ణ , సురేశ్, ఎల్లేశ్, కుమార్ శంకర్ పాల్గొన్నారు.

పోలీసులు శ్రమదానం..అభినందనలు

జీడిమెట్ల : వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా జీడిమెట్ల పోలీసులు శ్రమదానం చేశారు. జీడిమెట్ల పీఎస్ ఎదురుగా ఉన్న రోడ్డు కోతకు గురై తారు రోడ్డుకి పుట్‌పాత్‌కి ఫీట్ తేడా ఏర్పడింది. దీంతో వాహనదారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని గుర్తించి సోమవారం రాత్రి మూడు టిప్పర్ల మొరం పోయించి చదును చేశారు. కానిస్టేబుల్ వెంకటేశ్, చెన్నారావు లను బాలానగర్ డీసీపీ కే సురేశ్‌కుమార్, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌లు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో.. జొమాటో డెలివరీ బాయ్ మృతి

శేరిలింగంపల్లి, మార్చి 18 : ఆర్టీసీ బస్సు చక్రాల కింద పడి ఓ ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ గోపాల్ నగర్ ప్రాంతానికి చెందిన సతీశ్ (22) జొమాటో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం తన మామ కొడుకు రాయుడు సత్య లోకేశ్‌ను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని కొండాపూర్ నుంచి నుంచి మియాపూర్ వైపు వెళ్తున్నాడు. మార్గమధ్యలో కొండాపూర్ సమీపంలోని నూతన కిమ్స్ దవాఖాన సమీపంలో ప్రమాదవశాత్తు వాహనం అదుపు తప్పి ఆర్టీసీ బస్సు చక్రాల కింద పడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. రాయుడు సత్యలోకేశ్ సల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. ఈ మేరకు సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా బుణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా బుణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన బుణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న బుణాలను చెల్లించకపోవడం, బుణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని బుణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా బుణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు బుణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన బుణ మొత్తం చెల్లించడంలో బుణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, బుణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతల బ్యాంకుకు చెల్లించవలసిన బుణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద తేది: 27-03-2025, మరి గం॥ 03:30 నిll నుండి వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/అభరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం
1	75354697	కేత పద్మ లక్ష్మి	920000	HDFC బ్యాంక్ లిమిటెడ్, మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్ (4277) - హౌస్ నెం 1-88/2, గ్రౌండ్ ఫ్లోర్, మాదాపూర్ మెయిన్ రోడ్, సెంటర్ ఫర్ ఆర్గనైజేషన్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ - 500081

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బద్దు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోవడం, పరిశీలించుకోవడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు పూర్తి సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. వేలం విలువ మునుపటి రోజు IBJA (ఇండియా బులియన్ అండ్ జువెల్రీ అసోసియేషన్ లిమిటెడ్) ప్రకారం బంగారం ముగింపు ధరపై ఆధారపడి ఉంటుంది. బ్యాంక్ తన అభిష్టానుసారం విధించేటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), బుణ ఒప్పంద ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత బుణ ఖాతా లోని బుణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు బుణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బద్దును కానీ లేదా అన్ని బద్దను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 19-03-2025

అధీకృత అధికారి, HDFC బ్యాంకు లిమిటెడ్